మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 212
పేజీలు : 3

ఆదివారం
01.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

## బాణసంచా తయారీ కేంద్రంలో...

# భారీ పేలుడు

## 21కి చేరిన మృతుల సంఖ్య



### పంటపొలాల్లోకి ఎగిరిపడిన మృతదేహాలు



**టీ మీడియా ,ఫిబ్రవరి 28,వేట్లపాలెం :**
కాకినాడ జిల్లా బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడుకు 21 మంది ఆహుతయ్యారు. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో నేడు (శనివారం) మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది.వేట్లపాలెం, జి.మేడపాడు మధ్య పంట పొలాల్లో బాణసంచా తయారు చేస్తున్నారు. అడపా నాని అనే వ్యక్తి పొలాల్లో చదును చేసి బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ 25 నుంచి 30 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. ఇవాళ కూడా అధిక సంఖ్యలో మహిళలు బాణసంచా తయారీలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యాహ్నం తర్వాత బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. దాదాపు గంటకుపైగా పేలుళ్లు కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుళ్లు సంభవించినప్పుడు భూకంపం వచ్చినంతగా శబ్ధం విన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుళ్ల కారణంగా చుట్టుపక్కల గ్రామాలు భయాందోళనకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగ అలుముకుంది. స్థానికులు పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకునే సరికి చాలామంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి.

### ఘటనా స్థలం వద్ద బీతావహంగా పరిస్థితి

పేలుళ్ల ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొలాల మధ్య బాణసంచా తయారీ కేంద్రం ఉండటంతో అక్కడికి ఫైర్ ఇంజిన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరిపొలాలు బురదమయంగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఫలితంగా చాలా సేపటి వరకు పేలుళు కొనసాగాయి. ఘటనా స్థలం వద్ద పరిస్థితి బీతావహంగా ఉంది. మంటల్లో కాలిపోయి తీవ్రంగా గాయపడ్డ బాధితులను అతికష్టం మీద స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పేలుడుతో జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ బిందుమాధవ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు వ్యక్తులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకటలక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె.శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని సామాజిక మాధ్యమం ఎక్స్?లో చంద్రబాబు ట్వీట్ చేశారు.తక్షణం సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లాలని హోంమంత్రి అనితకు ఆదేశించారు. సీఎం సూచనలో హుటాహుటిన ఘటనాస్థలానికి హోంమంత్రి వంగలపూడి అనిత బయలుదేరారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. పేలుడు ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు చంద్రబాబు తెలిపారు. బాధితులకుఅవసరమైన తక్షణ సాయం అందించాలని, ఘటనాస్థలంలో అధికారులు సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.





### మృతులు వీళ్లే

మృతుల్లో ఇప్పటి వరకు 11 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. మృతులు అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నాని ఉన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.గతంలోనూ ఇదే గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. అప్పుడు కూడా కొందరు చనిపోయారు. గతేడాది అక్టోబరు 8న మండపేట మండలం రాయవరంలోనూ పేలుడు సంభవించింది. అక్కడికక్కడే ఆరుగురు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరికొందరు చనిపోయారు. ఎన్ని ఘటనలు జరుగుతున్నా జాగ్రత్తలు పాటించడం లేదు. కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. నిపుణులైన కార్మికులను నియమించుకోవడం లేదు. ఇదే సమయంలో సరైన పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్ల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### పలువురు దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎంతో బాధ కలిగించిందని మంత్రుల అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, ను మంత్రి సత్య కుమార్ ఆదేశించారు.సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని ఘటనాస్థలికి వెంటనే పంపాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని మంత్రి సుభాష్ సూచించారు. మంటల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పేలుడుకు గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు స్పష్టం చేశారు.

### మరో 9 మంది పరిస్థితి విషమం

అయితే పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని స్థానిక ఆర్‌డీవో తెలిపారు. ప్రస్తుతం బాణసంచా పరిశ్రమ యజమాని పరారీలో ఉన్నారని ఆర్‌డీవో వెల్లడించారు. అలాగే ఆస్పత్రుల్లో ఉన్న 9 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న మోర్తా శ్రీను, సత్యవేణి పరిస్థితి విషమంగా ఉంది. అలాగే కె.శ్రీను, చిటికెల లక్ష్మి, డి.రాజు, లోవరాజు కాకినాడలో చికిత్స పొందుతున్నారు. అడబాల వీరబాబు పరిశ్రమలో గతంలోనూ పేలుడు జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

## కాకినాడ పేలుడు

- క్షతగాత్రులను పరామర్శించి సీఎం చంద్రబాబు
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం




**టీ మీడియా ఫిబ్రవరి 28, కాకినాడ :**
జిల్లా వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. పేలుడు జరిగిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. కలెక్టర్ షణ్మోహన్ ఘటన వివరాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. చంద్రబాబు వెంట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు ఉన్నారు. మృతుల వివరాలు, క్షతగాత్రుల సమాచారాన్ని చంద్రబాబుఅడిగి తెలుసుకున్నారు. ఘటనాస్థలంలో చేపట్టిన సహాయక చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. క్షతగాత్రుల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పటి నుంచి బాణసంచా తయారు చేస్తున్నారని సీఎం చంద్రబాబు అడగ్గా, చాలా కాలం నుంచి అనుమతులు లేకుండా పరిశ్రమ నడుపుతున్నారని అధికారులు చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయకచర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సీఎం సూచనలు చేశారు.అనంతరం సామర్లకోట ఆస్పత్రికి వెళ్లిన సీఎం చంద్రబాబు క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

# ఇరాన్‌పై దాడులు

### పశ్చిమాసియా గగనతలం మూసివేత

**టీ మీడియా ఫిబ్రవరి 28,ఢిల్లీ బ్యూరో:**
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్?పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మిస్సైళ్లతో విరుచుకపడుతున్నాయి. మరోవైపు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ రాకెట్ల వర్షం కురిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతంలో విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు.



### భారతీయ విమానయాన సంస్థలపై ప్రభావం

ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల ప్రభావం భారతీయ విమానయాన సంస్థలపై పడింది. మధ్యప్రాచ్య దేశాలకు నడిచే అన్ని సర్వీసులను శనివారం అర్ధరాత్రి వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. “ఇరాన్, మధ్యప్రాచ్య గగనతలంలో విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో అటువేపు వెళ్లే, వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం” అని ఇండిగో ట్వీట్ చేసింది. దీంతో దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్-ఖైమా నగరాలకు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది.మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమాసియా వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎయిర్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. దిల్లీ నుంచి ఇజ్రాయెల్ (టెల్ అవీవ్) వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానంగాలిలో ఉండగానే భద్రతా కారణాల దృష్ట్యా వెనక్కి మళ్లింది. దీన్ని ముంబైలో సురక్షితంగా పైలెట్లు ల్యాడ్ చేశారు. బోయింగ్ 777 విమానం గాలిలో సుమారు ఐదు గంటల పాటు ప్రయాణించింది. సౌదీ అరేబియా గగనతలంలో ఉన్న సమయంలో, ఇజ్రాయెల్ ఎయిర్‌స్పేస్ మూతపడటంతో పైలట్లు విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా విచారం వ్యక్తం చేసింది. గగనతలాల మూసివేత కారణంగా అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఖీశ్రీఅస్త్రఫ్త్రీతీఖుఝుతీ24.ఎశీఎ కూడా వెల్లడించింది.

### విదేశీ సర్వీసులు

ఖతార్ ఎయిర్‌వేస్ తమ గగనతలం మూసివేత వల్ల దోహాకు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేసింది. దుబాయ్ కేంద్రంగా నడిచే పలు సర్వీసులు నిలిచిపోయాయని, ప్రయాణికులు తమ విమాన స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవాలని ఎమిరేట్స్ సూచించింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్?లైన్స్ రద్దు చేసింది. ఇరాక్ మీదుగా వెళ్లే మార్గాన్ని మళ్లించడం వల్ల భారత్, మాల్దీవులు, రియాద్, దుబాయ్ వెళ్లే విమాన ప్రయాణ సమయం మరింత పెరుగుతుందని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో దారి మళ్లించడానికి వీలుగా విమానాల్లో అదనపు ఇంధనాన్ని నింపుతున్నట్లు పేర్కొంది.డచ్ విమానయాన సంస్థ కేఎల్‌ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధ వల్ల వేలమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. కొన్ని విమానయాన సంస్థలు విమాన మార్గాలను మళ్లించడం వల్ల ఇంధన ఖర్చులు పెరగడంతో పాటు, ప్రయాణ సమయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో రానున్న రోజుల్లో మరిన్ని విమాన సంస్థలు సర్వీసులను నిలిపివేసే అవకాశం ఉంది. దీంతో ప్రయాణికుల కష్టాలు మరింత పెరగనున్నాయి.

## మాట వినకుంటే.. ఇరాన్‌ను నాశనం చేస్తాం





**టీ మీడియా, ఫిబ్రవరి 28 ,వాషింగ్టన్:**
ఇరాన్ మీద దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(ఖూ తొలిసారి స్పందించారు. ఇరాన్ పై అమెరికా పెద్దఎత్తున యుద్ధ కార్యకలాపాలకు దిగిందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. డొనాల్డ్ ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ... ఇరాన్ కు వ్యతిరేకంగా అమెరికా భారీ సైనిక చర్య ప్రారంభించిందన్నారు. మా మాట వినకుంటే ఇరాన్ ను నాశనం చేస్తాం, ఇరాన్ పై అమెరికా దాడులు చేస్తోందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ అణు ఆయుధాలను మళ్లీ తయారు చేస్తుందని ట్రంప్ వెల్లడించారు. అమెరికా ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని ఎదర్కొనేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా సైనిక స్థావరాలకుముప్పు ఉండటం వల్లే దాడులు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ పాలకుల ముప్పు నుంచి అమెరికాను రక్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉగ్రవాదానికి ఇరాన్ అతిపెద్ద మద్దతుదారుగా ఉందని ట్రంప్ ఆరోపించారు. ఇటీవల నిరసనలు చేస్తున్న తన సొంత పౌరులనే వీధుల్లో చంపేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద పాలనలో ఉన్న దేశానికి ఎప్పటికీ అణు ఆయుధాలు ఉండకూడదని ట్రంప్ అన్నారు. అణు ఆయుధాల కోసం వారు చేసే దుర్మార్గపు ప్రయత్నాలు మానుకోవాలని ట్రంప్ హెచ్చరించారు.

అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్ పై క్షిపణులతో విరుచుకుపడ్డాయి. షీల్డ్ ఆఫ్ జూద్ పేరుతో ఆపరేషన్ చేపట్టాయి. 30 ప్రాంతాలను టార్గెట్ చేసి దాడులు నిర్వహించాయి. నార్త్, ఈస్ట్ టెహ్రాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ లక్ష్యంగా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని కార్యాలయం సమీపంలో క్షిపణి దాడి జరిగిందని ఇరాన్ పేర్కొంది. ఖమేని ఇల్లు, హెడ్ క్వార్టర్స్, రక్షణశాఖ, ఇంటెలిజెన్స్ శాఖ ఆఫీసు సమీపంలో దాడులు జరుగుతున్నాయి. దాడులకు ముందే ఖమేని బంకర్ లోకి వెళ్లినట్లు సమాచారం.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపీ



**టీ మీడియా, ఫిబ్రవరి 28, వనపర్తి బ్యూరో :**

రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు స్వర్గీయ సదా అమృత లింగం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్మారకార్థం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి జెడ్పిహెచ్ఎస్ గ్రౌండ్ లో వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరై, టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ .ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణని శాలువాతో సన్మానించి, మెమెంటో ను అందజేసిన నిర్వాహకులు. ఎంపీ డికే అరుణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన గొప్ప క్రీడాకారుడు అమృత లింగం చిన్న వయస్సులో అకాలమరణం చెందారు. స్మారకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తునందుకు సభ్యులకు అభినందనలు.సదా అమృత లింగం స్ఫూర్తితో యువకులు గొప్ప స్థాయికి చేరుకోవాలని ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.క్రీడలు రోజురోజుకు ప్రాధాన్యం సంతరించుకుంటుంది.ప్రపంచంలో ఎక్కడ క్రీడా పోటీలు జరిగిన దేశం తరుపున పాల్గొంటున్నారు.దేశ ప్రతిష్టను పెంచుతూ. క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఖేలో ఇండియా కార్యక్రమం తీసుకొని నూతన ఉత్తేజాన్ని యువతలో నింపుతున్నారు. విజేతలను అభినందించడమే కాదు.ఓడిపోయిన వారు కుంగిపోకుండా గెలుపు దిశగా పయనించాలని ప్రధాన మంత్రి ఉత్తేజపరుస్తూ ప్రోత్సహిస్తున్నారు. క్రీడలు ఆరోగ్య ఉల్లాసానికి మాత్రమే కాకుండా, ఆక్టివ్ గా ఉండేలా చేస్తుంది.ఆటలలో ప్రతిభతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం.క్రీడా రంగంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటుతూ ముందుకు సాగాలి.వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ప్రధాన మంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ త్వరలో ప్రారంభిస్తాం.ఏప్రిల్ మొదటి వారంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో క్రీడలు,. క్రికెట్,వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు మండల, జిల్లా, పార్లమెంట్ స్థాయిలో సెమీ ఫైనల్,ఫైనల్ నిర్వహిస్తాం. ఉత్సాహ వంతులైన క్రీడాకారులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. యువత కు వేసవి సెలవులలో మంచి క్రీడా పోటీలు నిర్వహించనున్నాం. కాబట్టి పెద్ద ఎత్తున క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. ఖేల్ సంసద్ మహోత్సవ్ విజయవంతం చేయాలని ప్రజలందరినీ కోరారు.అదే విధంగా శినివారం ఉదయం రంగారెడ్డి జిల్లా, కేశంపేట మండలం, బైర్ ఖాన్ పల్లి గ్రామంలో శ్రీ స్వయంభూ లక్ష్మీ నృసింహ్మా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డిపల్లె గ్రామంలో శ్రీ ఉమ రామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ డీకే అరుణ. బైర్ ఖాన్ పల్లి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు, కొండారెడ్డిపల్లి ఉమ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠలో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు.

## చిన్నమ్మ థామస్ సేవలు ప్రశంసనీయం



**టీ మీడియా, ఫిబ్రవరి 28 , వనపర్తి ప్రతినిధి :**

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ(ఆర్ డి ఎస్) సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ సేవలు ప్రశంశనీయమని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ప్రపంచ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ దినోత్సవం సందర్భంగా కళావేదిక పక్షాన శనివారం కార్యాలయంలో చిన్నమ్మ థామస్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాలు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆమె విద్య, గ్రామీణాభివృద్ధి,బాల్య వివాహాలు ,బాల కార్మిక వ్యవస్థ,పరిసరాల పరిశుభ్రత మున్నగు అంశాలపై ఆమె చేపట్టిన కార్యక్రమాలు సమాజంలో ఎంతో మార్పును తీసుకువచ్చాయని అన్నారు.వందలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్వశక్తిపై జీవించే నేర్పును ఆమె అందించారని కొనియాడారు.ఇన్నాళ్ల కాలంలో చిన్నమ్మ థామస్ చాలా మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని శంకర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగానే నిస్వార్థ సేవా సంస్థ నిర్వాహకుడు అరవింద్ ను , పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాములను పట్టి వాటిని వనాలలో వదిలి పెడుతున్న సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణా సాగర్ ను కూడా సాహితీ కళా వేదిక ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు కందూరు నారాయణ రెడ్డి,బైరోజు చంద్ర శేఖర్,సత్తార్,బండారు శ్రీనివాస్,గంధం నాగరాజు,బుచ్చిబాబు, శ్రీలక్ష్మి,ప్రభ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయంలో జాతీయ సైన్స్ ఫెయిర్



**టీ మీడియా, ఫిబ్రవరి 28,పెబ్బేరు :**

పెబ్బేరు మండలంలోని వై శాఖాపూర్ గ్రామంలోనీ ప్రగతి విద్యాలయంలో భారతరత్న సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ భీమ్ సాగర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి జయరాములు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు విద్యార్థిని విద్యార్థులందరూ రకరకాల వైజ్ఞానిక ప్రదర్శనలను అద్భుతంగా ఆవిష్కరించారు సోలార్ సిస్టం క్రాఫ్ ప్రొటెక్షన్ సిస్టం సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టం వాటర్ సైకిల్ రోబోటిక్ స్వీపర్ స్టాటిక్ ఎలక్ట్రిసిటీ బయోడైవర్సిటీ లివింగ్ అండ్ నాన్ లివింగ్ థింగ్స్ డే అండ్ నైట్ తదితర ప్రాజెక్టులను పరిశీలించారు అనంతరం ఎంఈఓ జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని ఈరోజు విద్యార్థినీ విద్యార్థులు తాము నేర్చుకున్న సైన్స్ విద్యను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు .పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో చక్కగా విద్యను బోధిస్తూ వారిని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్నందుకు వారిని అభినందించారు నర్సరీ నుండి ఆరవ తరగతి వరకు 70 రకాల ప్రాజెక్టులను విద్యార్థిని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించడంతో తమ పిల్లల ప్రదర్శనను తిలకించిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రైట్ ఫ్యూచర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు స్నేహ జడ్జిగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రిజోబాబు ,బిసన్న నాగరాజ్ ఉపాధ్యాయినీలు దీప్తి అస్మత్ రేవతి రాధా జ్యోతి భాగ్యశ్రీ శివలీల ఉమావతి పుష్ప విద్యార్థినీలు విద్యార్థులు మహా శ్రీ అపర్ణ జానెట్ కావ్య యశ్వంత్ గౌతమి మేఘనాథ్ లాస్య నిఖిల్ హర్ష పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యపై ఎస్సీని కలిసిన సర్పంచ్

**టీ మీడియా ,ఫిబ్రవరి 28,పెబ్బేరు :**



పెబ్బేరు మండలంలోని బనాది పురం గ్రామంలో సాగునీటి సమస్యల పరిష్కారం కోసం రైతులు జూరాల ఎస్సీని కలిసి తమ సమస్యలను వివరించారు ప్రియ దర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువ సాగునీటి విడుదలపై రైతులు వినతిపత్రం అందజేశారు పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు బునియాదిపురం గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడు పాల్గొని రైతులకు మద్దతుగా సాగునీటి అవసరాన్ని వివరించారు. రైతుల పంటలు రక్షించేందుకు తగిన నీటి విడుదల జరగాలని ఎస్సీని విజ్ఞప్తి చేశారు అధికారులు సమస్యను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ రైతులు మద్దిలేటి వనం ఎసన్న డీలర్ ఎల్లస్వామి కోరే రఘు సెటామోనీ శేఖర్ వనం చిన్న రాముడు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన పోలీసు అధికారి

**టీ మీడియా, వనపర్తి ప్రతినిధి, బ్యూరో :**



వనపర్తి జిల్లా పోలీసు శాఖలో మూడు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాసేవలకు ప్రతీకగా నిలిచిన పెబ్బేరు ఏ ఎస్సై, బి. బాలస్వామి సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖలో36సంవత్సరాలపాటు కానిస్టేబుల్గా సేవలు ప్రారంభించి ఏఎస్సై హోదా వరకు ఎదిగి విశిష్టంగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న పెబ్బేరు ఏఎస్సై, బి. బాలస్వామిని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి పదవీ విరమణ పొందిన బాలస్వామి వారి సతీమణిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపకం అందజేసి విశిష్ట సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో చూపిన అంకితభావం, ప్రజల పట్ల కర్తవ్య నిబద్ధత ప్రతి ఆదర్శమని పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మలుపు అని, ఇందులో సంతోషం బాధ రెండూ సహజమని ఉద్యోగ విరమణతో ఒక కొత్త జీవితం ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన రంగంలో కొత్త వ్యాపకం ఏర్పరచుకుని చురుకుగా ఉండాలని సూచించారు.పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందజేసే జీపీఎఫ్, ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్లులు వంటి బెనిఫిట్స్ను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.పోలీసు ఉద్యోగం అనేది త్యాగాలు, క్రమశిక్షణ, ప్రజాసేవల సమ్మేళనం అని, బాధితులకు అండగా నిలిచే అవకాశం ఈ ఉద్యోగం ద్వారా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసినవారికి తప్పక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి రావలసిన జీపీఎఫ్, ఇన్స్యూరెన్స్, ఇతర ప్రయోజనాలకు సంబంధించిన పత్రాలను అందజేసి, మిగిలిన బకాయిలు కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరావు, పోలీసు కార్యాలయ ఏఓ సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పదవీ విరమణ పొందిన బాలస్వామి కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై ప్రచారం

**టీ మీడియా ,ఫిబ్రవరి 28, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పోలీస్ స్టేషన్లో అధికారులు అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. మైనర్ బాలికలకు వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ గ్రామస్థుల్లో చైతన్యం నింపుతున్నారు. 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం నేరమని, అటువంటి వివాహాలకు సహకరించే తల్లిదండ్రులు, పురోహితులు మరియు బంధువులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు మానసిక ఒత్తిడికి గురవడమే కాకుండా, శారీరకంగా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని ఐసీడీఎస్ సిబ్బంది వివరించారు. చదువుతోనే ఆడపిల్లలను చదివించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని, పెళ్లి అనేది వారికి భారం కాకూడదని అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించండి గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాల ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 (చైల్డ్ లైన్) నంబర్కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ పట్టణంలోని పోలీసు అధికారులు పాల్గొని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.

## ప్రజలంతా ప్రశాంతంగా జీవించాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 28, టేక్మాల్ ప్రతినిధి:**



మండలం లోసమాజంలో శాంతిభద్రతలు కాపాడటం అందరిబాధ్యతని, ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని టేక్మాల్ ప్రాంత అధికారులు నాయకులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో, స్థానిక ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు ఈ ప్రకటన చేశారు.శాంతియుత వాతావరణం గ్రామంలో లేదా మండలంలో వ్యక్తుల మధ్య చిన్నపాటి ఘర్షణలు తలెత్తకుండా, సామరస్యంగా మెలగాలని సూచించారు.చట్టం పట్ల గౌరవంఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, ఏదైనా సమస్య ఉంటే చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం నేరాల నియంత్రణలోనూ, శాంతిని నెలకొల్పడంలోనూ ప్రజలు పోలీసులకు మరియు అధికారులకు సహకరించారు అనుమానిత వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజలందరూ ఐకమత్యంతో ఉంటూ, టేక్మాల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రశాంతమైన జీవనమే సమాజ ప్రగతికి మూలమని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## సైన్స్ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,ఫిబ్రవరి 28, టేక్మాల్ ప్రతినిధి:**




మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని గల గ్రామంబొడ్మట్ పల్లి స్థానిక .జెడ్. పి . హెచ్. ఎస్. ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహీత, భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజును పురస్కరించుకుని ఈ వేడుకలు జరిగాయి.పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ లతా మేడం పర్యవేక్షణలో , ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సుంకర కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శన: విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి సొంతంగా తయారు చేసిన వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ లతా మేడం మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి ప్రతి విషయాన్ని విజ్ఞానంతో ఆలోచించాలని కోరారు. సైన్స్ ఉపాధ్యాయులు సుంకర కృష్ణ విద్యార్థులకు రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యతను వివరించి, వారిలోని సృజనాత్మకతను వెలికితీశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, దశరథ్, నాగరాణి, పాల్గొని విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సైన్స్ డే వేడుకలను ఒక పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.

## కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

**టీ మీడియా .ఫిబ్రవరి 28.పెబ్బేరు:**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను పరిశీలించి చిన్నారులను అభినందించారు చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్కు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు వినూత్న ఆహార పదార్థాలపై పరిశోధనలు చేస్తూ భవిష్యత్ అభివృద్ధికి ముందడుగు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివసాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లి తండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

- విద్యుత్ సిబ్బందికి సన్మానం

**టీ మీడియా ,ఫిబ్రవరి 28,పెబ్బేరు :**



పెబ్బేరు మున్సిపాలిటీలోని 3వ వార్డు కౌన్సిలర్ హరిశంకర్ నాయుడు ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం వార్డు లో ఉన్న లోవోల్టేజి విద్యుత్ సమస్యను వార్డు లో తన మొదటి సమస్య అన్నట్టుగా మాట నిలబెట్టుకునీ లో వోల్టేజ్ సమస్యను తీర్చుటకు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించారు .వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి యుగంధర్ రెడ్డి మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ రంగారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు విశ్వరూపం వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## హెచ్పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్


- ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**టీ మీడియా ఫిబ్రవరి 28,హైదరాబాద్:**



హైదరాబాద్లోని కింగ్ కోఠి ఆసుపత్రిలోహెచ్పీవీ టీకాల కార్యక్రమంశనివారం ప్రారంభమైంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం బాలికలకు హెచ్పీవీ టీకాలు వేస్తున్నారు. 14,15 ఏళ్లు ఉన్న బాలికలకు ఉచితంగా టీకాలు పంపిణీ చేయనున్నారు. కింగ్ కోఠి ఆసుపత్రిలో తెలంగాణ ఆరోగ్య మంత్రి దామోదర రాజనరసింహకేంద్రమంత్రి కిషన్ రెడ్డి హ్యూమన్ పాపిల్లోమావైరస్టీకా డ్రైవ్ను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది బాలికలకు ఉచితంగా టీకాలు వేయనున్నారు. ప్రారంభమైన టీకా కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుంది. మొదటి నెలలో, నగరంలోని అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులుఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో హెచ్పీవీ వ్యాక్సిన్అందుబాటులో ఉంటుంది. తదనంతరం, విస్తృత కవరేజీని నిర్ధారించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా వ్యాక్సిన్ ఇవ్వబడుతుంది. ఈ చొరవ నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యలను బలోపేతం చేయడం, హెచ్పీవీ-సంబంధిత వ్యాధుల నుండి అర్హత కలిగిన లబ్ధిదారులను రక్షించడం లక్ష్యంగా పెట్టుకుందని అధికారులు తెలిపారు

## అల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో మెరిసిన గొల్ల హృశికేష్



**టీ మీడియా, ఫిబ్రవరి28 ,జహీరాబాద్ ప్రతినిధి:**

అల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలో మెరిసిన హృశికేష్. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పాస్తపూర్ గ్రామానికి చెందిన గొల్ల నర్సింహులు కుమారుడు హృశికేష్ అల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో 1406వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా హృశికేష్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## లండన్లో ఘోరం..

- ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి

**టీ మీడియా ఫిబ్రవరి 28,ఢిల్లీ బ్యూరో :**





లండన్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫిబ్రవరి 23న దక్షిణలండన్లోని క్రోయ్డాన్లో అద్దె ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. ఇదే ఇంట్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్లోని కాకినాడకు చెందిన 28 ఏళ్ల గంటి అభిషేక్ ప్రాణాలు కోల్పోగా.. తెలంగాణలోని నిజామాబాద్కు చెందిన 26 ఏళ్ల కామినేని సాయి శ్రీకర్ బ్రెయిన్ డెడ్కు గురయ్యాడు. తాజాగా చికిత్సపొందుతూప్రాణాలు వదిలాడు. మరో విద్యార్థి తీవ్ర గాయాలతో క్రోయ్డాన్ విశ్వవిద్యాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.టెహ్రాన్పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులుశ్రీకర్ మరణించినట్లుగా అధికారులు నిర్ధారించారు. అయితే కుమారుడి మరణవార్త తెలిసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారతదేశానికి తీసుకురావాలని అధికారులను కుటుంబ సభ్యులు కోరారు. శ్రీకర్ సైన్స్లో మాస్టర్స్ డిగ్రీ చేయడానికి లండన్ వెళ్లే ముందు హైదరాబాద్లో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు.

## పైప్లైన్ మరమ్మత్తులు


**టీ మీడియా, ఫిబ్రవరి 28, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కోరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఏర్పడిన మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. బోరు మోటార్ నుండి వాటర్ ట్యాంక్లోకి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్లైన్ రోడ్డు మధ్యలో పగిలిపోవడంతో, గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. తక్షణమే స్పందించిఈ సమస్యపై గ్రామస్తులు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న వినీత్ కుమార్ ను సంప్రదించగా, ఆమె సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సర్పంచ్ ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ నాగరాజు స్వయంగా పర్యవేక్షించి, జెసిబి సహాయంతో రోడ్డును తవ్వించి పైప్లైన్ మరమ్మత్తులను పూర్తి చేయించారు.మంచినీటి ఎద్దడి కలగకుండా, ప్రజల కోరిక మేరకు అత్యంత వేగంగా స్పందించి రిపేరు చేయించినందుకు కొత్తపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న వినీత్ కుమార్ , ఉప సర్పంచ్ నాగరాజులకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బాధ్యతలు చేపట్టిన జాఖర్ను కలిసిన మహేష్ రెడ్డి

**టీ మీడియా ఫిబ్రవరి 28 టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ఎన్ఎస్ యు ఐ.న్యూ ఢిల్లీభారత జాతీయ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ నూతన జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వినోద్ జాఖర్ ఢిల్లీలోని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యాలయంలో మహేష్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వినోద్ జాఖర్ పుష్పగుచ్ఛం అందజేసి, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఈ సమావేశంలో సంస్థాగత బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూజాతీయ స్థాయివినోద్ జాఖర్ సమర్థవంతమైన నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఎన్ ఎస్ యు ఐ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ స్థాయి నుండి విద్యార్థి విభాగాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి, గౌరవనీయ నేత రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# బంగాల్‌లో ముగిసిన ఎస్‌ఐఆర్

- 58లక్షలకు పైగా ఓటర్ల తొలగింపు

**టీ మీడియా ఫిబ్రవరి 28,ఢిల్లీ బ్యూరో :**

బంగాల్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్?ఐఆర్?) ప్రక్రియ ముగిసింది. దీంతో ఈసీ శనివారం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 58,20,899 మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించింది. ఎస్?ఐఆర్? ప్రక్రియకు ముందు బంగాల్?లో మొత్తం 7.66 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం 7.04 కోట్ల ఓటర్లు ఉన్నట్లు ఈసీ పేర్కొంది. మొత్తం 58 లక్షలకుపైగా ఫారాలు అందలేదని ఈసీ తెలిపింది. 24 లక్షలకు పైగా ఓటర్లు చనిపోయారని వెల్లడించింది. ఇతర కారణాల వల్ల మరికొంత మందిని జాబితా నుంచి తొలగించామని తెలిపింది.

**అర్హులను ఓటరు జాబితాలో చేర్చడమే**

మరోవైపు, ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఓటరును చేర్చడం, అనర్హులను పారదర్శకంగా తొలగించడమేనని ఎన్నికల సంఘం పేర్కొంది. 100 శాతం భౌతిక ధృవీకరణ విధానాన్ని అనుసరించినట్లు వెల్లడించింది. బూత్ స్థాయి అధికారులు వ్యక్తిగతంగా ఫారమ్‌ల పంపిణీ, సేకరణ బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపింది. ఈ సమగ్ర ప్రక్రియ ద్వారా మరణించిన వారు, శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు, డూప్లికేట్ నమోదులు వంటి అనర్హ పేర్లను గుర్తించి తొలగించామని అధికారులు పేర్కొన్నారు. ఓటర్లు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని, అవసరమైతే చేర్పు (ఫారం-6/6ఎ), సవరణ (ఫారం-8), తొలగింపు (ఫారం-7) కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. ఇదిలా ఉండగా, బంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ రాజకీయ వివాదాలకు దారి తీసింది. అధికార తృణమూల్? కాంగ్రెస్? (టీఎంసీ) ప్రభుత్వం ఈ ప్రక్రియను తీవ్రంగా విమర్శించింది. బీజేపీ, ఈసీ కలిసి కుట్ర పన్నాయని ఆరోపించింది. బంగాల్? ముఖ్యమంత్రి ఈసీ ప్రక్రియపై పలు సందర్భాల్లో ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఆమె ఎస్?ఐఆర్? ప్రక్రియను విమర్శిస్తూ, 'వృద్ధులు, అనారోగ్యంగా, బలహీనంగా ఉన్నవారిని విచారణలకు రావాలని బలవంతం చేస్తూ ఈసీ వేధిస్తోంది. అర్హులైన ఓటర్లను చనిపోయినట్లుగా చూపిస్తోంది. ఎస్?ఐఆర్? కోసం బీజేపీ ఐటీ విభాగం రూపొందించిన యాప్‌ను వాడుతోంది. ఇది అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధం'అని విమర్శించారు. చివరికి ఆమె సుప్రీం కోర్టును సైతం ఆశ్రయించారు. మరోవైపు, ఎస్ఐఆర్ ప్రక్రియతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భయపడుతున్నారని బీజేపీ నాయకుడు దిలీప్? ఘోష్? కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ వివాదం కోర్టుల వరకూ వెళ్లింది. అభ్యంతరాల ధ్రువీకరణ కోసం అదనపు సివిల్ జడ్జిలను నియమించుకోవడానికి సుప్రీంకోర్టు, కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అనుమతినిచ్చింది. అవసరమైతే జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల జడ్జిల సహాయం తీసుకోవచ్చని పేర్కొంది. అయితే, జ్యుడీషియల్ అధికారులకు ఎన్నికల సంఘం ఎటువంటి ఆదేశాలు ఇవ్వకుండా నిరోధించాలని బంగాల్ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది.






## ఘనంగా టైలర్స్ డే

**టీ మీడియా, ఫిబ్రవరి 28, వనపర్తి బ్యూరో :**

అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా ప్రేమ్ టైలర్ మన్నెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి అందరినీ సన్మానించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ తమ వృత్తిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమాజం కోసం సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప అని ఈ సందర్భంగా ప్రేమ్ టైలర్ మన్నెంను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, నానమోని మన్నెం, గిరి ప్రసాద్, నాగరాజు, బాలస్వామి కూర్మయ్య పాల్గొన్నారు.

## విజయవంతమైన సైన్స్ దినోత్సవం

**టీ మీడియా, ఫిబ్రవరి 28 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హైస్కూల్ లో నేడు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న జ్ఞాపకార్థం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు,ప్రాజెక్టులు మరియు ప్రదర్శనలు విద్యార్థులను తల్లిదండ్రులను, ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంచడం శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వర్కింగ్ మోడల్స్సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టీ.జే.విశ్వేశ్వర్ ప్రిన్సిపాల్ గంగాధర్, లతా , విపి అభిలాష, సైన్సు ఉపాధ్యాయులు రాదామని, సంధ్య, గంగాధర్,సుభాశీష్,వెంకటేష్ గౌడ్ ఉపాధ్యాయులు చైతన్య,రుచి, తెలుగు తిరుమలేష్ , నసీమ్ , సతీష్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్వైజర్,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మానవ జీవితాన్ని సులభతరం చేసే అద్భుత సాధనమే సైన్స్, మన దైనందిన జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత,రామన్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ మరియు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## సేవా త్యాగానికి మరో పేరే సుజాత దేవి

- వర్ధంతి సందర్భంగా అన్నదాన, వ్రాత సామాగ్రి పంపిణీ

**టీ మీడియా, వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28:**



ప్రభుత్వ ఆరోగ్య మాజీ పర్యవేక్షణాధికారి దివంగత మోడాల సుజాతాదేవి వర్ధంతి సందర్భంగా శనివారం ఆమె కుటుంబ సభ్యులు వనపర్తి చేయూత ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం, వ్రాత సామాగ్రి పంపిణీ చేశారు. తెలంగాణ వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన, మోడాల సుజాతా దేవి (కవిత) మూడో వర్ధంతి సందర్భంగా, వనపర్తి చేయూత ఆశ్రమంలో, సీనియర్ జర్నలిస్ట్, ధ్యాన వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మోడాల చంద్రశేఖర్, వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాల ఫోరెన్సిక్ ఫ్యాకల్టీ వైద్యులు డాక్టర్ రచన చేయూత ఆశ్రమ విద్యార్థులకు అన్నదానం చేశారు. నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పేపర్లు పంపిణీ చేశారు. అంతకు ముందు సుజాత దేవి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ ఆశ్రమ నిర్వాహకుడు విట్టా శ్రీనివాస్ రెడ్డి సుజాతా దేవి సేవలను కొనియాడారు. ఆమె ప్రభుత్వ ఆరోగ్య పర్యవేక్షణ అధికారిగా, అలుపెరుగని రీతిలో ఆరోగ్య సేవ చేశారన్నారు. అనారోగ్యంతో పోరాడుతూనే, కూతురి వైద్య విద్య కోసం, ఆర్థిక శక్తికి మించి త్యాగంతో శ్రమించారన్నారు. ఆమెతో పాటు తండ్రి చేసిన కృషి ఫలించి, కూతురు డాక్టర్ రచన ఏడాదిన్నర కాలంగా, ప్రజలకు వైద్య సేవ చేస్తున్నారన్నారు.

## పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ డ సైన్స్ డే

**టి మీడియా,ఫిబ్రవరి 28,ఎండపల్లి:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ సైన్స్ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగాజరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆకట్టుకున్న ఆహార స్టాళ్లు..,ఆశ్చర్యపరిచిన సైన్స్ నమూనాలు విద్యార్థులు స్వయంగా సిద్ధం చేసిన వివిధ రకాల సంప్రదాయ ఆహార పదార్థాల స్టాళ్లుసందర్శకులను విశేషంగాఆకట్టుకున్నాయి. వీటితో పాటు సైన్స్ ప్రాజెక్టులు,విజ్ఞాన ప్రయోగ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించి,వాటి పనితీరును వివరించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.



ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,అధికంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఊబకాయం,పోషకాహార లోపం వంటిఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి ఇంటి వంటకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యక రమైన ఆహారపు అలవాట్లనుఅలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఎంఈఓ డ జెడ్ పి హెచ్ ఎస్ హెచ్.ఎమ్ సముద్రాల హరికృష్ణ విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించిఅభినందించారు. చిన్న వయసులోనే ఇటువంటి శాస్త్రీయఆలో చనాదృక్పథాన్ని ,సృజనాత్మకతను ప్రదర్శించడం అభినందనీయమ ని కొనియాడారు. విద్యార్థులుభవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.రమేష్,ఎం.శ్రీధర్, పి. రాజశేఖర్, ఎస్. తిరుపతి,ఆర్.శ్రీదేవి, పుష్పలత,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- వసతి గృహ సంక్షేమాధికారి పసుల సత్యనారాయణ యాదవ్

**టీ మీడియా, వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28:**





వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం (బి)లో శనివారం సాయంత్రం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ జ్ఞాపకార్థం ఫిబ్రవరి 28న ఆయన చిత్రపటానికి వసతి గృహ సంక్షేమాధికారి పసుల సత్యనారాయణ యాదవ్ సిబ్బంది విద్యార్థులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ వైఖరి కలిగి ఉండాలని, చేతబడి, బాణామతి, మూఢనమ్మకాల వంటి అపోహలకు దూరంగా ఉండాలని, స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. బీఈడీ డిప్లమా విద్యార్థులు గోపాల్, కార్తీక్, విజయ్ తదితరులు శాస్త్రవేత్తల గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రజనీకాంత్, ఎల్లయ్య, మెస్ కమిటీ చైర్మన్ అనిల్, లీడర్స్ కే.మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మండిపోనున్న మార్చి



- వాతావరణశాఖ రిపోర్ట్

**టీ మీడియా ఫిబ్రవరి 28,ఢిల్లీ బ్యూరో :**

దేశంలో వేసవి ఎండలు ఈసారి ముందే మొదలుకానున్నాయి. మార్చి నుండి మే నెల మధ్య దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, తీవ్రమైన వడగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వడగాలుల ప్రభావం ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తర కర్ణాటక, ఉత్తర తమిళనాడు ప్రాంతాలలో ఎక్కువగా ఉండనుంది. వడగాలుల వల్ల ప్రజారోగ్యాని కితీవ్రప్రమాదం ఉందని మృత్యుంజ య్మోహపాత్ర ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే నీటి ఎద్దడి, విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. మార్చిలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణంగా ఉండే అవకాశం ఉంది. అయినప్పటికీ ఈశాన్య, వాయువ్య, తూర్పు మధ్య దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్‌లో బలహీనమైన లా నినా పరిస్థితులు ఉన్నాయి. అయితే రాబోయే నెలల్లో తటస్థ ఎల్ నినో పరిస్థితులు తిరిగి రావచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# రూ.5,456.26 కోట్ల వార్షిక బడ్జెట్

## టీటీడీ బోర్డు ఆమోదం




**టీ మీడియా ఫిబ్రవరి 28, తిరుమల :**

తిరుమల శ్రీవారి ఆలయ వార్షిక బడ్జెట్ రూ.5,456.26 కోట్ల ప్రతిపాదనకు టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపారు. స్థానిక అన్నమయ్య భవనంలో బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. వార్షిక బడ్జెటుతో పాటు భక్తుల సౌకర్యార్థం పలు కీలక నిర్ణయాలను మండలి సమావేశంలో తీసుకున్నారు. సమావేశ అనంతరం బీఆర్ నాయుడు ధర్మకర్తల మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించారు. టీటీడీ పరిధిలోని విద్యా సంస్థలకు రూ.118 కోట్ల కేటాయించామన్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారి ముడుపు పథకం అమలు చేస్తామన్న బీఆర్ నాయుడు తిరుమల తిరుపతిలో శ్రీవారి ముడుపుల కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీవారి హుండీలో విరాళాలను సులభతరం చేయడానికి శ్రీవారి ముడుపు పథకం దోహదపడుతుందన్నారు. రూ.120 కోట్లతో అత్యంత ఆధునిక వంటశాల నిర్మాణానికి రిలయన్స్ సంస్థకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. ఒంటిమిట్ట కోదండరాముడి ఆలయం సమీపంలో రూ 21.07 కోట్లతో జాంబవంతుడి ఎత్తైన విగ్రహం ఏర్పాటుతో పాటు హైలాండ్‌ను నిర్మిస్తామన్నారు.

### టీటీడీ గోశాల ఆధునికీకరణ

ఒంటిమిట్ట ఆలయంలో కల్యాణోత్సవం హాజరైన భక్తులకు శ్రీవారి రూ.50 లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. టీటీడీలో భద్రత కోసం 726 మంది నియామకానికి తీర్మానం చేశామన్నారు. టీటీడీ గోశాల ఆధునికీకరణకు రూ 11.82 కోట్ల కేటాయింపుకు ఆమోదం తెలిపామన్నారు. తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయం పరిసరాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని ఛైర్మన్? తెలిపారు.

### రెగ్యులర్ ఈవోగా

టీటీడీ రెగ్యులర్ ఈవోగా రవిచంద్రను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనిల్‌కుమార్ సింఘాల్ బదిలీ అనంతరం టీటీడీ ఈవోగా రవిచంద్ర అదనపు బాధ్యతలు చేపట్టారు. అప్పుడు సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర విధులు నిర్వహిస్తున్నారు. కల్తీ నెయ్యి కేసు ఘటనలో సిట్ సిఫారసుల దృష్ట్యా అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ అయిన నేపథ్యంలో రవిచంద్రకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం పూర్తి స్థాయి టీటీడీ ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అతని స్థానంలో ఈరోజు సీఎస్‌గా పదవీ విరమణ చేసిన విజయానంద్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా విజయానంద్‌కు విద్యుత్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ట్రాన్స్‌కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

## వెలుగుమట్ల బాధితులకు వెంటనే

# న్యాయం చేయాలి!

- కూల్చిన చోటే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి.
- సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



**టీ మీడియా ఫిబ్రవరి28 , ఖమ్మం:** వెలుగు మట్ల భూ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని కూల్చిన చోటే ప్రభుత్వం బాధితులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని బివి రాఘవులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చిన వెలుగుమట్ల ప్రాంతాన్ని ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలకు పైగా వెలుగుమట్లలో ఇళ్లను నిర్మించుకొని 650 మంది పైగా పేద కుటుంబాలు నివసిస్తున్నారని, వారిని 2000 మంది పైగా పోలీసులు మోహరించి ఖాళీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. యుద్ధ వాతావరణ న్ని సృష్టించి కోట్ల రూపాయల ఆస్తిని నష్టం చేసి,ఇంతటి విధ్యాసాన్ని ఏ ప్రభుత్వం చేయలేదని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య వెనక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో ప్రభుత్వం జిల్లాలోని ముగ్గురు మంత్రులు తెలియజేయాల్సింది అవసరం ఉందనితెలిపారు. ఈ ప్రాంతంలో భూదాన్ 62 ఎకరాలు ఉందని అనేక సందర్భాల్లో అధికారులు,, మీడియా సంస్థలు, ప్రాక్టీస్ వచ్చాయని ప్రకటిస్తూ వచ్చాయని ప్రస్తుతం సమస్య సమస్య 31ఎకరాలలోనిది అని, మిగతా 31 ఎకరాల భూమి సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు? కేవలం ఆసరా లేని పేదల పైన ప్రభుత్వం ప్రతాపం చూపుతూ, రియల్ ఎస్టేట్, వ్యాపారులకు, సంస్థలకు, ప్రయోజనం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన విమర్శించారు. వారం రోజుల్లో బాధితుల సమస్యను సక్రమంగా పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని, అప్పుడు కూడా పరిష్కారం కాకపోతే ఇండియా బ్లాక్ పార్టీ ల దృష్టికి కూడా తీసుకువెళ్లి జాతీయ స్థాయిలో చర్చ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నాయకులు వై. విక్రమ్, బండి రమేష్ , బుగ్గవీటి సరళ మాచర్ల భారతి ఎర్ర శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ బొంతు రాంబాబు కళ్యాణ వెంకటేశ్వరరావు, బండి పద్మ, పొన్నం వెంకటేశ్వర్లు బండారు రమేష్ దొంగల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.